www.vaarthavedhikasurya.com

RNI NO: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

యాదాద్రి భువనగిరి | బుధవారం 24, డిసెంబర్ 2025 | ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి | సంపుటి : 01 | సంచిక: 213 | పేజీలు: 08 | వెల: 5/-



భారత మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నర్సింహారావు వర్ధంతి సందర్భంగా.. జూబ్లీహిల్స్ నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి నివాళులు అర్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## అక్రెడిటేషన్స్ కొత్త జీ.ఓను సవరించాలి

### - టీయూడబ్ల్యూజే డిమాండ్

- రెండు కార్డుల విధానానికి స్వస్తి పలకాలి
- 27న రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టరేట్‌ల ముందు ఆందోళనకు పిలుపు

హైదరాబాద్, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య): రెండు సంవత్సరాల తర్వాత తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు కొత్త అక్రెడిటేషన్స్ జారీ చేయడం కోసం ప్రభుత్వం తీసుకువచ్చిన జీ.ఓ నెంబర్ 252 పూర్తిగా లోపభూయిష్టంగా ఉందని టీ యూ డబ్ల్యు జే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతి సాగర్ అన్నారు. మంగళవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన మీడియా సమావేశంలో యూనియన్ కోశాధికారి పి.యోగనంద్, టెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, ఐజేయు జాతీయ కార్యవర్గ సభ్యులు అవ్వారి భాస్కర్ లతో కలిసి ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల కనీస హక్కు, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా, జర్నలిస్టుల మధ్య విభేదాలు తెచ్చే విధంగా కొత్త జీ.ఓ ఉందని ఆయన అభిప్రాయ పడ్డారు. తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అన్న నినాదంతో పనిచేసిన జర్నలిస్టులకుతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్ లో2014 మార్చి నెలలో జరిగిన జర్నలిస్టు జాతరకు వచ్చిన అప్పటి కాబోయే ముఖ్యమంత్రి కేసీఆర్ అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చుకుందామని ప్రకటించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు.

ఆయన సూచన మేరకు పూర్వ మీడియా అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ దేశంలోఏ రాష్ట్రంలో లేని విధంగా 23 వేల మంది జర్నలిస్టులకుఅక్రెడిటే షన్స్ కార్డ్స్ జారీ చేయడం జరిగిందని వారు అన్నారు. ప్రధానంగా డెస్క్ జర్నలిస్టులను కూడా గుర్తించి ఒకే గొడుగు కిందికి తెచ్చి అందరికీ కార్డులివ్వగా 40 ఏళ్ల నుంచి జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తున్నామని ప్రగల్భాలు పలుకుతూ.. రెండు రాష్ట్రాల్లో ఉండే ఒక సంఘం అప్పట్లో దీనిని వ్యతిరేకించిందని, నేడు వాళ్ళ యూనియన్ కు చెందిన జాతీయ నాయకుడే మీడియా అకాడమీ చైర్మన్ ఉండటంతో ఇప్పుడు డెస్క్ జర్నలిస్టులను వేరు చేసి వాళ్ళ పంతాన్ని నెగ్గించుకున్నారని ఆరోపించారు.




ఈ విషయాన్ని డెస్క్ జర్నలిస్టులు నిశితంగా గమనించాలని కోరారు. మీడియా అక్రిడిటేషన్ కార్డు, మీడియా కార్డు పేరిట రెండు కార్డులు తెచ్చి గందరగోళం సృష్టించారని, ఏ కార్డు వల్ల ఏ ప్రయోజనం జరుగుతుందో జీవోలో విశదీకరించలేదని, జర్నలిస్టులనే వాళ్లకు అందరికీ ఒకే రకమైన ప్రయోజనాలు ఉండాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిరెండు ఏళ్ళు పూర్తవుతున్న నేపథ్యంలో కొత్తగా ఇవ్వబోయే కార్డుల కోసంకొత్త నిబంధనలు పెట్టి కార్డులలో 10 వేలకు పైగా కోత పెట్టె విధంగా ప్రస్తుత నిబంధనలు తెచ్చారన్నారు.

ఈ నిబంధనలతో జర్నలిస్టులు తమ హక్కుగా పొందే అక్రెడిటేషన్స్ కార్డులను కోల్పోవడం అనివార్యంఅన్నారు. రిపోర్టర్స్, డెస్క్ జర్నలిస్టులకు మధ్య విబేధాలు సృష్టించే విధంగా “మీడియా కార్డును” తేవాలని యోచించడం శోచనీయం అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేసీఆర్ ముఖ్యమంత్రి ఉన్న సమయంలో తీసుకు వచ్చిన జి.ఓ 239 ప్రకారం అప్పటి చైర్మన్ అల్లం నారాయణే కేబుల్‌ఛానెల్‌లకు రాష్ట్ర స్థాయిలో 12, జిల్లా స్థాయిలో నాలుగు అక్రెడిటేషన్స్ ఇవ్వగా ప్రస్తుత చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి ..కేబుల్ ఛానల్ పై కక్ష కట్టినట్లు రాష్ట్ర స్థాయిలో ఒక్క కార్డు మిగతా 2లో..



## అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి

- ప్రతీ నెల కార్యదర్శుల పనితీరుపై సీఎస్ సమీక్ష
- కార్యదర్శులు సీఎస్ కు ప్రతీ నెల రిపోర్ట్ సమర్పించాలి
- మూడునెలలకు ఒకసారి మీ పనితీరుపై నేనే స్వయంగా సమీక్ష నిర్వహిస్తా
- జనవరి 26 లోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలుప్రభుత్వ భవనాల్లోకి మారాలి
- సమావేశంలో అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- సచివాలయంలో అన్ని విభాగాల సెక్రటరీలతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం
- హాజరైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, రామకృష్ణారావు, ఉన్నతాధికారులు

హైదరాబాద్, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):

అన్ని విభాగాలు సమన్వయంతో సమర్థవంతంగా పని చేస్తే తెలంగాణ రైజింగ్ విజన్ 2047 భవిష్యత్తు లక్ష్యాలను అలవోకగా సాధించగలమని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిఆశాభావం వ్యక్తం చేశారు. విజన్ అంటే కేవలం ప్రచారానికి పరిమితమనే అపోహను తిప్పికొట్టేలా, విజన్లో ఉన్న ప్రతి అంశం అమలు చేసేందుకు వెంటనే నడుం బిగించాలని అన్ని విభాగాల ఉన్నతాధికారులకు సీఎం అప్రమత్తం చేశారు. రాష్ట్రానికి ఒక భవిష్యత్తు ప్రణాళిక, కార్యాచరణ దిశగా ప్రభుత్వం అమలు చేస్తున్న క్యూర్, ప్యూర్, రేర్ అభివృద్ధికి అన్ని విభాగాలు యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని ఆదేశించారు.

‘ఈ రెండేళ్లలో కొన్ని విజయాలు సాధించాం, కొన్ని ప్రణాళికలు రూపొందించుకున్నాం. గతంలో ఎనర్జీ, ఎడ్యుకేషన్, ఇరిగేషన్, హెల్త్ లాంటి వివిధ శాఖలకు సంబంధించి ఒక పాలసీ లేకపోవడంతో కొన్ని సమస్యలు వచ్చాయి. అందుకే ముఖ్యమైన విభాగాల్లో పాలసీలు అమలు చేశాం..’ అని సీఎం అన్నారు.రాష్ట్రానికి పాలసీలతో పాటు భవిష్యత్తు ప్రణాళిక ఉండాలని తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేసుకున్నామని సీఎం గుర్తు చేశారు. రాష్ట్రాన్ని క్యూర్ ( CURE), ప్యూర్ (PURE), రేర్ (RARE)గా విభజించి అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకుంటున్నామని.. ప్రభుత్వం ఎంత గొప్ప కార్యాచరణ తీసుకున్నా, అది నూటికి నూరు పాళ్లు విజయవంతం కావాలంటే అధికారుల సహకారం ఉండాలని అభిప్రాయపడ్డారు.

ఇప్పటికంటే పనితీరు మరింత మెరుగుపరుచుకోవాలని సీఎం అధికారులను హెచ్చరించారు. పనితీరులో మార్పు రాకపోతే, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే గరం.. నరం.. బేషరమ్గా వ్యవహరించాల్సి ఉంటుందని మిగతా 2లో..

## కేసీఆర్ ఓటీపీ రాజకీయాలు నడవవు

- ప్రజలు కేసీఆర్‌కు వీఆర్ఎస్ ఇచ్చారు.
- కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఎక్కడా అన్యాయం చేయలేదు
- బీజేపీ కృషితోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది
- బీజేపీకి భయపడి కేసీఆర్ మళ్లీ బయటకు వచ్చారు
- తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు సరిపోతాయని సంతకం పెట్టిఅన్యాయం చేసిందికేసీఆర్
- భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): కృష్ణా జలాలు, పాలమూరు-రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ విషయంలో బిజెపిపై, కేంద్ర ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన ఆరోపణలు పూర్తిగా తప్పుడు



ఆరోపణలు. కేసీఆర్.. అబద్ధపు ప్రచారాలతో శని, దరిద్రం అంటూ కేంద్ర ప్రభుత్వాన్ని అవమాన పరచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. మరో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభావంతో కేంద్రం డిపిఆర్ తిరస్కరించిందన్న కేసీఆర్ వ్యాఖ్యలు అవాస్తవం. డిపిఆర్‌పై కేంద్రం అడిగిన ప్రశ్నలు కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడే మొదలయ్యాయి, తెలంగాణలో ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక కొత్తగా ఏమీ జరగలేదు. “తిమ్మిని బొమ్మిని చేసి కేంద్రానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలన్న కేసీఆర్ మాటలు కేవలం రాజకీయ నాటకం. వాస్తవాలు ప్రజల ముందుంచకుండా సెంటిమెంట్ రాజకీయం చేయడమే కేసీఆర్ ధ్యేయం. కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఎక్కడా అన్యాయం చేయలేదు.చేయదు.

తెలంగాణలో కొన్ని నెలల తర్వాత కేసీఆర్ బయటకు వచ్చి చేస్తున్న ఓటీపీ రాజకీయాలు ఇక నడవవు.

పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు విషయంలో కేసీఆర్.. ఏవేవో కథలు చెప్పడం మొదలుపెట్టారు. ఇన్నాళ్లూ తెలంగాణ ప్రజల నోట్లో మన్ను కొట్టారు. అందుకే ప్రజలు కేసీఆర్‌కు వీఆర్ఎస్ (వాలంటరీ రిటైర్మెంట్ స్కీమ్) ఇచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా భారతీయ జనతా పార్టీ ఓటుశాతం క్రమేణా పెరుగుతోంది. ప్రజల మన్ననలు అపూర్వంగా లభిస్తున్నాయి. మిగతా 2లో..




## శిక్షణ పూర్తి చేసుకున్న యువ ఆపద మిత్రులు

### -ధృవపత్రాలను అందజేసిన హైడ్రా కమిషనర్

### ఆపదలో ఆదుకునేలా శిక్షణ ఉందన్న వాలంటీర్లు

హైదరాబాద్, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):యువ ఆపద మిత్రులు సిద్ధమ య్యారు. హైడ్రాలో వారం రోజుల శిక్షణను పూర్తి చేసుకున్నారు. ఆపద సమయంలో ఎలా తనను తాను రక్షించుకోవాలో.. చుట్టు పక్కల వారిని ఎలా కాపాడాలో తెలుసుకున్నారు.ఏదైనా మిగతా 2లో..

## యూరియా యాప్ 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా అమలు

- యాప్ పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన రైతులు
- గత రెండు రోజుల్లో 60,510 బస్తాలు యాప్ ద్వారా కొనుగోలు చేసిన రైతుల మరియు కౌలు రైతులు
- త్వరలో అన్ని జిల్లాలలో అమలుకు సన్నాహాలు



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య): వ్యవసాయ శాఖ ద్వారా ప్రవేశపెట్టిన యూరియా యాప్ 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా గత రెండ్రోజుల నుండి పరిశీలించడం జరిగిందని, 5 జిల్లాలలో దాదాపు లక్ష మందికి పైగా డౌన్ లోడ్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఆదిలాబాద్ జిల్లాలో 897, జనగామ జిల్లాలో మిగతా 2లో..

## భారత పారిశ్రామికాభివృద్ధికి ‘భూసేకరణే’ పెద్ద అడ్డంకి

### - ఇది దేశ ఆర్థిక వృద్ధిని నియంత్రించే ఒక కీలక అంశం

### - ఆంధ్రప్రదేశ్‌విధానాలు దేశానికే ఆదర్శం

### - ఐఎంఎఫ్ మాజీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్‌గీతా గోపీనాథ్

న్యూఢిల్లీ: భారతదేశం ప్రపంచంలోనే ఒక అగ్రశ్రేణి పారిశ్రామిక శక్తిగా ఎదగడానికి ప్రధాన అడ్డంకి భూసేకరణేనని అంతర్జాతీయ ద్రవ్య నిధి (ఐఎంఎఫ్) మాజీ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ గీతా గోపినాథ్ స్పష్టం చేశారు. ఇండియా ఎకనామిక్ కాన్క్లేవ్ 2025లో పాల్గొన్న ఆమె, దేశ పారిశ్రామికా భివృద్ధిపై విశ్లేషణాత్మక ప్రసంగం చేశారు.

దేశంలో భూమికి సంబంధించిన యాజమాన్య హక్కులు లేదా టైటిల్స్ స్పష్టంగా లేకపోవడం వల్ల భూసేకరణ ప్రక్రియ అత్యంత



క్లిష్టంగా మారిందని, ఇది పరిశ్రమల స్థాపనకు పెద్ద అవరోధమని ఆమె అభిప్రాయపడ్డారు. మౌలిక సదుపాయాల కల్పన మరియు పరిశ్రమల విస్తరణ ఎంత వేగంగా జరగాలనేది ఈ భూసేకరణ ప్రక్రియపైనే ఆధారపడి ఉంటుందని, ఇది దేశ ఆర్థిక వృద్ధిని నియంత్రించే ఒక కీలక అంశమని ఆమె పేర్కొన్నారు.

అయితే, ఇటువంటి సవాళ్లను అధిగమించడంలో ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాలు అవలంబిస్తున్న వినూత్న విధానాలను ఆమె ప్రత్యేకంగా ప్రశంసించారు. భూసేకరణను వేగవంతం చేసే విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనుసరిస్తున్న పారదర్శకమైన మరియు వేగవంతమైన విధానాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తాయని, ఇటువంటి సంస్కరణలు మరిన్ని రాష్ట్రాల్లో అమలు కావాల్సిన అవసరం ఉందని గీతా గోపినాథ్ ఈ సందర్భంగా సూచించారు.


## నదీ జలాలపై రేవంత్‌కు అవగాహన శూన్యం

- సాగునీటి మంత్రులది అంతులేని అజ్ఞానం
- కేసీఆర్ గారు అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక కేసుల డ్రామాలు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి ‘420’ హామీల భయం.. అందుకే ఎన్నికల నిర్వహణ నుండి పరార్
- దమ్ముంటే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించాలి
- కాంగ్రెస్ ప్రభుత్వానికి కేటీఆర్ బహిరంగ సవాల్
- ఓటమి భయంతోనే నామినేటెడ్ పదవుల భర్తీ
- నల్లగొండలో నూతన ప్రజాప్రతినిధుల అభినందన సభ
- పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపిన కేటీఆర్



హైదరాబాద్, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య): కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధితో ఉంటే వెంటనే సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాలని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ డిమాండ్ చేశారు. నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులు మరియు వార్డ్ మెంబర్ల అభినందన సభ ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ముఖ్య అతిథిగా హాజరై, ప్రజాప్రతినిధులను అభినందించి సన్మానించారు.ముఖ్యమంత్రికి దమ్ముంటే, వెనుక నుండి లీకులు ఇవ్వడం మానేసి, నేరుగా కెమెరా ముందుకు వచ్చి ఏ కేసు పెడుతున్నారో చెప్పాలని సవాల్ విసిరారు. హోం మంత్రి కూడా ఆయనే కాబట్టి, ధైర్యంగా ముందుకు వచ్చి మాట్లాడాలని, శిఖండి రాజకీయాలు చేయడం తగదని విమర్శించారు. ప్రజా ప్రయోజనాల కంటే కేవలం కేసుల చుట్టూనే ప్రభుత్వాన్ని తిప్పుతున్నారని, కేసీఆర్‌సాగునీటి ప్రాజెక్టులపై అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పలేక ప్రజల దృష్టి మళ్లించడానికి నోటీసుల డ్రామా ఆడుతున్నారని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, రైతు బంధు వంటి హామీల అమలుపై ప్రజలు నిలదీస్తారనే భయంతోనే ముఖ్యమంత్రి ఇదంతా చేస్తున్నారని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి కి నదీ జలాల అంశం పైన ఎలాంటి అవగాహన లేదని కేటీఆర్ అన్నారు.సాగునీటి శాఖా మంత్రికి నీళ్లపై కనీస అవగాహన లేదని, ఇటీవల జరిగిన ఒక మీడియా సమావేశంలో నీళ్ల గురించి అడిగిన ప్రశ్నలకు “నేను ప్రిపేర్ అయి మిగతా 2లో..



## మహిళలూ.. మన్నించండి!

### - నటుడు శివాజీ క్షమాపణ

హైదరాబాద్, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):

మంచి విషయాలు చెప్పే క్రమంలో రెండు అసభ్య పదాలను వాడినందుకు ఎవరి మనోభావాలైనా దెబ్బతింటే క్షమించాలనినటుడు శివాజీకోరారు. తాను ఎవరినీ అవమానించే ఉద్దేశంతో అలా మాట్లాడలేద లేదన్నారు. ఈ మేరకు ఆయన వీడియో విడుదల చేశారు. హీరోయిన్ల దుస్తులపై తాను చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపడంతో నటుడు శివాజీ క్షమాపణలు తెలిపారు.సమాజంలో స్త్రీని తక్కువగా చూపిస్తున్నారని, మహిళలను ఎవరూ తక్కువగా చూడకూడదనే ఉద్దే శంతో తాను అలా మాట్లాడానని..హీరోయిన్ల దుస్తుల విషయంలో జాగ్రత్తగా ఉంటే అది వారికే మంచిదని శివాజీ సూచించారు. మహిళలందరినీ ఉద్దేశించి తాను ఆ వ్యాఖ్యలు చేయలేదని..మంచి మాటలు చెబుతూనే అభ్యంతరకర వ్యాఖ్యలు చేశా. నే ను గ్రామ భాషలో మాట్లాడా. అది తప్పే.. అలాంటి పదాలు వాడకుండా ఉండాల్సిందని శివాజీస్పష్టం చేశారు.

## నదీ జలాలపై రేవంత్‌కు అవగాహన శూన్యం

(మొదటి పేజీ తరువాయి)

రాలేదు, రేపు వచ్చి సమాధానం చెప్తాను" అని తప్పించుకోవడాన్ని ఆయన తప్పుబట్టారు. మరో మంత్రిని ఉద్దేశించి "వాటర్ లో నీళ్లు" అని మాట్లాడే అజ్ఞాని అంటూ ఎద్దేవా చేశారు. ప్రజల కష్టాలు, సాగునీటి అవసరాలు తెలియని వారు అడ్డదారిలో అధికారంలోకి వచ్చి హుంకరిస్తున్నారని, అబద్ధాలు చెప్పి గందరగోళం సృష్టించడం తప్ప వీరికి ప్రజల పట్ల చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు.

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం వంటి కీలక ప్రాజెక్టులను ఈ ప్రభుత్వం అశ్రద్ధ చేస్తోందని ఆరోపించారు. గత ప్రభుత్వం 90 శాతం పనులు పూర్తి చేస్తే, మిగిలిన 10 శాతం పనులను కూడా పూర్తి చేయలేక ఈ రెండేళ్లుగా కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. డీపీఆర్ పంపడంలో విఫలమవడమే కాకుండా, ప్రాజెక్టుల పరిధిని కుదిస్తూ తెలంగాణ ప్రయోజనాలకు గండికొడుతున్నారని విమర్శించారు. నల్లగొండ, మహబూబ్‌నగర్ జిల్లాల రైతాంగానికి కృష్ణా జలాల్లో న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పోరాటం ఆగదని కేటీఆర్ ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నిజంగానే మేలు చేసి ఉంటే సహకార సంఘాలకు ఎన్నికలు నిర్వహించేదని, కానీ ఓటమి భయంతో ప్రభుత్వం వెనకడుగు వేస్తోందని కేటీఆర్ విమర్శించారు. నామినేటెడ్ పద్ధతిపై ధ్వజం ఎత్తారు. ప్రజల్లో ఉన్న వ్యతిరేకతను చూసి ఎన్నికలకు వెళ్లకుండా, నామినేటెడ్ పద్ధతిలో పదవులను భర్తీ చేస్తూ ప్రభుత్వం కాలక్షేపం చేస్తోందని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే రైతులకు మంచి చేశామన్న నమ్మకం ఉంటే.. దమ్ముంటే సహకార ఎన్నికలు పెట్టాలి అని నల్లగొండ వేదికగా కేటీఆర్ సవాల్ విసిరారు.

ఎన్నికల నుంచి కాంగ్రెస్ ఎన్ని రోజులు తప్పించుకున్నా, ప్రజాక్షేత్రంలో ఆ పార్టీని నిలదీయడం ఖాయమని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ సమ్మేళనంలో మాజీ మంత్రి,సూర్యాపేట ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి, ఎమ్మెల్సీ మంకెన కోటిరెడ్డితో పాటు మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, భూపాల్ రెడ్డి, రవీంద్ర కుమార్ నాయక్, చిరుమర్తి లింగయ్య, కుసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ ఎంపీ లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్సీ కర్నె ప్రభాకర్, నాయకులు చెరుకు సుధాకర్, ఒంటెద్దు నరసింహ రెడ్డి మరియు ఇతర ముఖ్య నేతలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## శిక్షణ పూర్తి చేసుకున్న యువ ఆపద మిత్రులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మొదటి రెస్పాండెంట్‌గా ఎలా స్పందించాలో అవగాహన తెచ్చుకున్నారు. హైడ్రా ఆధ్వర్యంలో యువ ఆపద మిత్ర శిక్షణ పూర్తి చేసుకున్న 78 మంది వాలంటీర్లకు మంగళవారంహైడ్రా కమిషనర్ఏవీ రంగనాథ్ ధృవ పత్రాలను అందజేశారు. NDMA (నేషనల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ) ప్రారంభించిన యువ ఆపద మిత్ర పథకంలో భాగంగానిజామాబాద్ లోని గిరిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ఎంపికైన 78 మంది వాలంటీర్లకు గత బుధవారం హైడ్రాలో శిక్షణ ప్రారంభమైన విషయం విధితమే. వారం రోజుల శిక్షణ పూర్తయిన సందర్భంగా హైడ్రా కమిషనర్ఏవీ రంగనాథ్వారితో మాట్లాడారు. శిక్షణ ఎలా జరిగింది.. ఏం నేర్చుకున్నారో నేరుగా వారినే అడిగి తెలుసుకున్నారు.

### సాధన చేస్తే సాధించలేనిది ఏమీ లేదు..

సాధన చేస్తే సాధించలేనిది ఏమీ ఉండదని యువ ఆపద మిత్ర వాలంటీర్లకు హైడ్రా కమిషనర్ఏవీ రంగనాథ్సూచించారు. వారం రోజుల హైడ్రా శిక్షణలో నేర్చుకున్న అంశాలతో పాటు.. మీరు గొప్ప వ్యక్తులుగా ఎదిగేందుకు అవసరమైన నైపుణ్యాలను పెంచుకోవడంలో కూడా పూర్తి అవగాహనతో ముందుకు వెళ్లాలన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మీరంతా యువ ఆపద మిత్రులు.. మీ ప్రత్యేకతను చాటాలని సూచించారు. ప్రమాద సమయంలో గందరగోళానికి గురి కాకుండా.. తక్షణ సహాయకులుగా రంగంలోకి దిగాలన్నారు. తర్వాత వివిధ విభాగాలకు చెందిన వారితో సమన్వయంతో పని చేయాల్సి ఉంటుందన్నారు.అందుకే క్షేత్ర స్థాయిలో పరిస్థితులను కూడా ఈ శిక్షణలో భాగం చేశామన్నారు. తోటివారికంటే మీరు ముందుండడమే కాదు.. సహచరులకు కూడా అవగాహన కల్పించి ఆపద సమయంలో మీతో కలసి పని చేసేలా సిద్ధం చేయాలని హైడ్రా కమిషనర్ సూచిం చారు. జిల్లాల్లో కూడా ఇలాంటి శిక్షణ ఉంటే బాగుంటుందని విద్యా ర్థినులు చేసిన సూచనలను కూడా పరిగణనలోకి తీసుకుంటామన్నారు. ప్రతి ఒక్కరికీ ఈ శిక్షణ అవసరముందని చెప్పారు.





## ప్రభుత్వాలు హామీలను విస్మరిస్తున్నాయి

**అధికార ప్రభుత్వాలకు ఒక సారి బుద్ధి చెప్పాలి అప్పుడే దిగి వస్తాయి**

**పిడికిలి ఎత్తి పోరాడితేనే హక్కుల సాధన కల్వకుంట్ల కవిత**

**మోటకొండూర్ భూ నిర్వాసితులకు అండగా తెలంగాణ జన జాగృతి అధ్యక్షురాలు**

**మోటకొండూర్, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):** "పిడికిలి ఎత్తి పోరాడితేనే మన హక్కులను సాధించుకోగలం" అని తెలంగాణ జన జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పిలుపునిచ్చారు. మంగళవారం మోటకొండూర్ మండల కేంద్రంలో జన జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన రాష్ట్రవ్యాప్త పర్యటనలో భాగంగా ఆమె ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు పట్టాల కోసం పోరాటం మోటకొండూర్ మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 950లో గల ప్రభుత్వ భూమిలో సుమారు 600 మంది పేదలు ఇళ్లు నిర్మించుకుని జీవిస్తున్నారని, గతంలో టీడీపీ, టీఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు మారినా పేదలకు పట్టాలు ఇవ్వలేదని ఆమె విమర్శించారు. తక్షణమే ఆ భూములకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వైఫల్యాలపై ధ్వజం: ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి నెరవేర్చలేదని కవిత ఆరోపించారు. 4,000 పెన్షన్, మహిళలకు 2,500 ఆర్థిక సాయం, కళ్యాణ లక్ష్మి కింద తులం బంగారం వంటి వాగ్దానాలు అటకెక్కాయని మండిపడ్డారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినప్పటికీ, ప్రజల సమస్యల కోసం తాను పోరాడుతూనే ఉంటానని స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికే ఈ పాదయాత్ర నిర్వహిస్తున్నానని, ప్రజలు తనను ఆశీర్వదించాలని కోరారు.అంతకు ముందు మోటకొండూర్ చేరుకున్న కవితకు ప్రజలు, మహిళలు డప్పు చప్పుళ్లు, మంగళహారతులతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ, వడ్డెర సంఘం రాష్ట్ర నాయకులు ఎత్తని గణేష్, మోటకొండూరు తాజా మాజీ సర్పంచ్ శ్రీలత కొల్లూరి వెంకటేశ్, స్వామి అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమే..

**అందరూ కలిసికట్టుగా గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి : ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య.**

**గుండాల, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా సుద్దాల గ్రామానికి చెందిన సిపిఐ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ మరియు వార్డ్ నెంబర్లను సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే యాదాద్రి భువనగిరి డిసిసి అధ్యక్షులు బీర్ల ఐలయ్య ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల కాలంలో జరిగిన సర్పంచ్ ఎలక్షన్లలో ఓటమికి చెందిన సర్పంచులు వార్డ్ నెంబర్లను ప్రత్యేకంగా సన్మానించారు రాజకీయాల్లో గెలుపు ఓటములు సహజమని మొక్కవోని దీక్షతో ముందు ముందుకు కోనసాగాలని కేడర్కు ధైర్యం అందించారు. అదేవిధంగా గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకారాన్ని అందిస్తూ గ్రామాలు అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన సర్పంచ్ అభ్యర్థి బడక వెంకటయ్య వార్డు నెంబర్లు బద్దుల రేణుక శ్రీనివాస్, యమ గాని బాలు, గూడ పూలమ్మ అంజయ్య, మబ్బు రమేష్, గూడ ఉప్పలయ్య గౌడ్, తీగల సాయమ్మ సత్తయ్య గౌడ్, బత్తిని మమత, జంపాల సోమయ్య, మలిపెద్ది శ్రీధర్ రెడ్డి, మబ్బు నవనీత యాదగిరి మరియు



గ్రామ శాఖ ఉపాధ్యక్షులు నాయిని కృష్ణారెడ్డి, మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్ యాదగిరి తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కేసీఆర్ ఓటీపీ రాజకీయాలు నడవవు

మొదటి పేజీ తరువాయి..

గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను బీజేపీ గెలుచుకుంది. ఆ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సరైన అభ్యర్థులు కూడా దొరకని పరిస్థితి ఏర్పడింది. గతంలో బీఆర్ఎస్‌కు సుమారు 8 వేల మంది సర్పంచులు ఉండగా, ఇటీవల గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఆ సంఖ్య కేవలం 2 వేలకే పడిపోయింది. అదే సమయంలో బీజేపీ 164 నుంచి వెయ్యి మంది సర్పంచులకు పెరిగింది. ఇది బీజేపీ బలం ఎంత పెరిగిందో స్పష్టంగా చూపిస్తోంది.బీజేపీకి పెరుగుతున్న ప్రజాబలం, విశ్వాసాన్ని చూసి భయపడి ప్రజలను మభ్యపెట్టేందుకు కేసీఆర్ మళ్లీ బయటకు వచ్చారు. కానీ తెలంగాణ ప్రజలు చాలా చైతన్యవంతులు. కేసీఆర్ చెప్పే అబద్ధాలకంటే వాస్తవాలు వారికి బాగా తెలుసు. కేంద్ర ప్రభుత్వంపై కేసీఆర్ సభ్యత లేకుండా బూతులతో విరుచుకుపడుతున్నారు. ఆ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నాం. భారతీయ జనతా పార్టీ ఎప్పుడూ గౌరవప్రదమైన రాజకీయాలే చేస్తుంది. పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్‌కు ఈరోజు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉంది. తెలంగాణ ఉద్యమ సమయంలో బీజేపీ కీలకంగా పాల్గొంది. పార్లమెంటులో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిల్లు వచ్చినప్పుడు టీఆర్ఎస్ సభ్యులు లేనప్పటికీ, బీజేపీ తరఫున సుష్మా స్వరాజ్ గారు, రాజ్‌నాథ్ సింగ్ తెలంగాణ కోసం గట్టిగా వాదించారు.

### బీజేపీ కృషితోనే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైంది.

అయినా కాంగ్రెస్ పార్టీ.. సోనియా గాంధీ తెలంగాణ ఇచ్చారని అంటోంది. బీఆర్ఎస్ పార్టీ 'మేమే తెలంగాణ తెచ్చాం' అని పదేపదే చెబుతోంది. కాని ఆ రెండు పార్టీలు అసలు వాస్తవాలను దాచిపెడు తున్నాయి. కేసీఆర్ గత పదేళ్ల కాలంలో కేంద్ర ప్రభుత్వంపై అబద్ధాలతోనే కాలయాపన చేశారు. ఆయన ఇటీవల మాట్లాడిన మాటలన్నీ అసత్యాలే. కృష్ణా జలాల విషయంలో మొత్తం 811 టీఎంసీలలో ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలు, తెలంగాణకు కేవలం 299 టీఎంసీలు సరిపోతాయని సంతకం పెట్టి మన రాష్ట్రానికి అన్యాయం చేసిన వ్యక్తి కేసీఆర్.

### పాలమూరు - రంగారెడ్డి అంశంపై కేసీఆర్‌కు సూటి ప్రశ్న:

కేంద్రంపై విమర్శలు చేస్తున్న కేసీఆర్.. కేంద్ర ప్రభుత్వ పథకాలతో జరుగుతున్న మేలును, కేంద్ర పథకాలను అడ్డుకుంటున్న తీరును ప్రజలకు స్పష్టం చేయాలి. ఈరోజు భారతదేశంలో, ముఖ్యంగా తెలంగాణలో రైతుల పరిస్థితి మెరుగుపడిందంటే అది కేవలం ప్రధాని నరేంద్ర మోదీప్రభుత్వం వల్లనే.

ఒకప్పుడు రూ.3,000 ధర ఉన్న యూరియా మోదీ ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీ వల్లఈరోజు రైతులకు కేవలం రూ.300 కంటే తక్కువ ధరకే లభిస్తోంది. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుబంధు పేరుతో పథకం తెచ్చి కనీసం సగం మొత్తాన్ని కూడా సక్రమంగా ఇవ్వలేదు. ఎన్నికల ముందు కొంత ఇచ్చి, తర్వాత ఆపేశారు. ధనవంతులు, జమీందార్లకు ఇచ్చారు గానీ పేద రైతులకు అందలేదు.

రైతుబంధును సగం మోతాదులో ఇచ్చి చేతులు దులుపుకున్నారు. అదే సమయంలో ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కింద దేశవ్యాప్తంగా సుమారు రూ.11 లక్షల కోట్లను పంపిణీ చేయగా, తెలంగాణ రైతులకు రూ.3.7 లక్షల కోట్ల మేర లబ్ధి జరిగింది. 'బీజ్ సే బజార్ తక్' అనే నినాదంతో ఇరిగేషన్ నుంచి మార్కెట్ వరకు రైతుకు అండగా మోదీ ప్రభుత్వం నిలిచింది.

## యూరియా యాప్ 5 జిల్లాలలో ప్రయోగాత్మకంగా అమలు

మొదటి పేజీ తరువాయి..

5150, మహబూబ్ నగర్ 3741, నల్లగొండ 3618 మరియు పెద్దపల్లి జిల్లాలోని 6289 మొత్తం 19695మంది రైతులు ఈ యాప్ ద్వారా యూరియాను తమ సమీప డీలర్ దగ్గర 60,510 యూరియా బస్తాలు బుక్ చేసుకోవడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా 217 మంది కౌలు రైతులు కూడా 678 యూరియా బస్తాలు ఈ యాప్ ద్వారా బుక్ చేసుకోవడం జరిగిందని, మొదటి రోజు అక్కడక్కడ తలెత్తిన సాంకేతిక సమస్యలను కూడా వెంటనే పరిష్కరించడం జరిగిందని తెలిపారు. రైతులు కూడా ఈ యాప్ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారని, వారికి వారి ఊరిలో ఏ డీలర్ దగ్గర ఎంత స్టాక్ ఉందో తెలుస్తుందని, తద్వారా వారు బుక్ చేసుకొని, వారికి నచ్చిన సమయంలో షాప్ వద్దకు వెళ్లి ఒటిపి చూపించి కొనుగోలు చేసారని తెలిపారు. ఈ రెండు రోజుల్లో యాప్ విజయవంతం కావడంతో, ఈ యాప్ ను మరికొన్ని రోజులు పరిశీలించి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి సిద్ధం కావాల్సిందిగా అధికారులను మంత్రి తుమ్మల ఆదేశించారు.

ఈ రోజు రైతునేస్తం కార్యక్రమంలో కూడా రైతులకు యాప్ పై గల సందేహాలను నివృత్తి చేయడం జరిగిందని తెలిపారు. ఈ రబీ సీజన్ కు గాను రాష్ట్రానికి ఇప్పటికే 5.30 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా రావడం జరిగిందని, యూరియా వినియోగం అధికంగా ఉండే జనవరి, ఫిబ్రవరి నెలలకు గాను సరిపడ యూరియాను ముందస్తుగానే తెప్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.

## అక్రెడిటేషన్స్ కొత్త జీ.ఓను సవరించాలి

(మొదటి పేజీ తరువాయి)


కూడా ఇవ్వకుండా జీవో తేవడం వెనుక మర్మం ఏమిటో అర్థం కావటం లేదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, సమాచార శాఖ మంత్రికి ప్రస్తుతం మీడియా అకాడమీ తో పాటు, ఆయన కొనసాగుతున్న సంఘం వారు తప్పుడు సమాచారం ఇవ్వడం వల్లే ఇలాంటి జీవో వచ్చి ఉంటుం దని తాము భావిస్తున్నామని, రాష్ట్రంలోని మెజార్టీ జర్నలిస్టులు వ్యతిరేకించే ఈ జీవో ను వెంటనే పునః పరిశీలించి అర్హులైన అందరి జర్నలిస్టులకు అక్రిడిటేషన్‌లు అందేలా నూతన జీఓను సవరించాలని డిమాండ్ చేశారు. తెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కుమార్, కోశాధికారి యోగా నంద్‌లు మాట్లాడుతూ ఇండిపెండెంట్ జర్నలిస్టుల కనీస అనుభవం 10 సంవత్సరాలనుండి 15 సంవత్సరాల పెంచడం అన్యాయం అన్నారు. 23 వేల అక్రిడేషన్ కార్డులు ఇస్తే ఇక్కడ అర్హులకు కార్డులు ఇవ్వడం లేదని ఢిల్లీకి పోయి ధర్నా చేసిన ఆ ఆంధ్రా సంఘం నాయకులు.. ఇప్పుడు ఏం సమాధానం చెప్తారని ప్రశ్నించారు. పెద్ద పేపర్లకు, శాటిలైట్ ఛానల్ లకు సైతం భారీ స్థాయిలో కోత విధించారని, అనుభవంలోకి వస్తే కానీ అందరికీ అర్థం కాని విధంగా ఈ జీవో ను తీసుకువచ్చారనిఅన్నారు.

ఐ జేయు నాయకులు భాస్కర్ మాట్లాడుతూ మీడియా అక్రిడిటేషన్ కమిటీలో ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా సభ్యులను ఎందుకు చేర్చారని ప్రశ్నించారు. ఢిల్లీలో ఒకపక్క పిసిఐ కమిటీయే కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేయలేదని, అసలు ప్రస్తుతం సభ్యులే లేరని.. అలాంటప్పుడు ఎవరిని ఈ కమిటీలో సభ్యులుగా చేరుస్తారో అర్థం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ నవీన్ కుమార్ యారా, జిల్లా అధ్యక్షులు రాకేష్ రెడ్డి, జిల్లా కోశాధికారి బాపూరావు తదితరులు పాల్గొన్నారు.

## అధికారులు జవాబుదారీతనంతో పని చేయాలి

మొదటి పేజీ తరువాయి..

హెచ్చరించారు. ఇకపైప్రతీ నెల కార్యదర్శుల పనితీరుపై సమీక్ష ఉంటుందని, కార్యదర్శులందరూ తమ పనితీరు, శాఖల పురోగతిపై సీఎస్ కు ప్రతీ నెల రిపోర్ట్ సమర్పించాలని ఆదేశించారు. ప్రతీ మూడునెలలకు



ఒకసారి మీ పనితీరుపైస్వయంగా తాను సమీక్ష నిర్వహిస్తానని సీఎం అన్నారు. ఐఏఎస్ అధికారులు ప్రతి పది రోజులకోసారి క్షేత్రస్థాయికి వెళ్లాలని, నెలలో కనీసం మూడు సార్లు తమ శాఖ పరిధిలో ఏం జరుగుతుందో క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలని సీఎం ఆదేశించారు. అన్ని విభాగాల ఉన్నతాధికారులు జవాబుదారీతనంతో పని చేయాలన్నారు.

శాఖల మధ్య, శాఖల అధికారుల మధ్య సమన్వయం లేకపోతే ఆశించిన ఫలితాలు రావని సీఎం అభిప్రాయపడ్డారు. అభివృద్ధి విషయంలో శాఖల మధ్య సమన్వయం చేసుకునేందుకు ఒక మెకానిజం ఏర్పాటు చేసుకోవాలని సీఎం సూచించారు. రైజింగ్ విజన్ అమలుకు అన్ని విభాగాలు నిర్దిష్టమైనకార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సీఎం రేవంత్రెడ్డి వివిధ అంశాలపై అన్ని శాఖల ముఖ్య కార్యదర్శులు, కార్యదర్శులు, ఉన్నతాధికారులకుదిశా నిర్దేశం చేశారు.సచివాలయంలో మూడు గంటలకుపైగా జరిగిన ఈ సమావేశంలో సీఎం రామకృష్ణారావుతో స్పెషల్ సీఎస్లు, సీఎంవో అధికారులు, అన్ని శాఖల ప్రిన్సిపల్ సెక్రెటరీలు, సెక్రెటరీలు పాల్గొన్నారు.



సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రభుత్వ విభాగాలు, శాఖల్లో రెగ్యులర్, కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన దాదాపు 10 లక్షల మంది ఉద్యోగులు పని చేస్తున్నారని అన్నారు. ఉద్యోగులకు సంబంధించిన పూర్తి వివరాలు జనవరి 26 లోగా సీఎస్ కు అందించాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు అందాల్సిన జీతాలు, ఈపీఎఫ్ అందుతున్నాయో లేదో సంబంధిత శాఖల అధికారులు పరిశీలించాలని సీఎం హెచ్చరించారు. ఉద్యోగాల డేటా విషయంలో పూర్తి బాధ్యతను అధికారులదేనని సీఎం హెచ్చరించారు.

హైదరాబాద్తో పాటు రాష్ట్రమంతటా ప్రభుత్వ కార్యాలయాలు ఇకపై అద్దె భవనాల్లో ఉండకూడదని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. జనవరి 26 లోపు అద్దె భవనాల్లో ఉన్న ప్రభుత్వ ఆఫీసులను ఖాళీ చేసి, అందుబాటులో ఉన్న ప్రభుత్వ భవనాల్లోకి మార్చాలని ఆదేశించారు.ఖాళీ భవనాలు అందుబాటులో లేకపోతే, అందుబాటులో ఉన్న ఖాళీ స్థలాలను గుర్తించాలని సీఎం అన్నారు. ఖాళీ స్థలాల్లో సొంత భవనాల నిర్మాణానికి



అంచనాలు సిద్ధం చేయాలని చెప్పారు. నిర్ణీత గడువులోగా ఈ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. రాష్ట్రంలో ఉన్న 113 మున్సిపల్ ఆఫీసులకు సొంత భవనాలున్నాయా.. ఎక్కడెక్కడ అద్దె భవనాలున్నాయో వెంటనే గుర్తించి నివేదిక అందించాలన్నారు.

ప్రజలకు సేవలందించే ఆఫీసులు పట్టణాల్లో అందరికీ అందుబాటులో ఉండేలా కొత్త భవనాలు నిర్మించాలని ఆదేశించారు. ఇతర విభాగాలు, శాఖలకు చెందిన భవనాలుంటే వాటిని వినియోగించుకోవాలని, లేదంటే ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి వెంటనే నిర్మాణాలకు అంచనాలు రూపొందించాలని సీఎం చెప్పారు. కోర్ అర్బన్ ఏరియాలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని సీఎం అధికారులకు సూచించారు.

కార్పొరేట్ తరహాలో సర్కారు స్కూళ్లలో నమోదు శాతం పెంచేందుకు రవాణా సదుపాయం, బ్రేక్ ఫాస్ట్, మిడ్ డే మీల్స్ అమలు దిశగా ప్రణాళికలుండాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలన్నింటా టీచింగ్ హాస్పిటల్స్ను అద్భుతమైన వైద్యసేవలందించేలా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు.

నిమ్స్ తరహాలో సనత్నగర్, కొత్తపేట, అల్వాల్ టిమ్స్, వరంగల్ హాస్పిటళ్లు, ఉస్మానియా కొత్త ఆసుపత్రి ప్రజలకు మెరుగైన వైద్యం అందించేలా అన్ని వసతులతో తీర్చిదిద్దాలని సీఎం చెప్పారు. మెడికల్ కాలేజీ హాస్పిటళ్లను కూడా ఆరోగ్య శ్రీ, సీఎంఆర్ఎఫ్ అనుసంధానం చేయాలని సూచించారు. అక్కడ సేవలందించే వైద్యులకు, సిబ్బందికి కూడా సర్జరీలు, ప్రత్యేక సేవలకు ఇన్సెటివ్లు ఇవ్వాలని అన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ఉప్పల్ నియోజకవర్గ పెరిక కుల సంఘం నూతన కమిటీ ఎన్నిక

**సికింద్రాబాద్, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):** పురగిరి క్షత్రియ పెరికకుల సంఘం గ్రేటర్ హైదరాబాద్ అధ్వర్యంలో ఉప్పల్ నియోజకవర్గ సర్వసభ్య సమావేశాన్ని భూసాని రఘు అధ్యక్షతన మల్లాపూర్ లోని వారి నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొంగరి దాసరి జయప్రకాష్, గౌరవ అతిధులుగా హైదరాబాద్ పెరిక హాస్టల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ అంకతి విజయ్ కుమార్, గ్రేటర్ హైదరాబాద్ గౌరవ అధ్యక్షులు గుండు వెంకటేశ్వర్లు, అసోషియేట్ అధ్యక్షులు రామినేని భూలోకరావు, ప్రధాన కార్యదర్శి రాందేని నారాయణ, కోశాధికారి గోపతి రాజేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బిట్టు మల్లికార్జున్, సోమసాని శ్రీనివాస్, దొమ్మటి లింగయ్య, అంకతి వెంకన్న, సోమసాని అశోక్, నవీన్ కుమార్, సందేల సంతోష్ కుమార్, గుండు రాజు, ఎ.మహేష్, బి.మహేష్, వీరేశం, బి.చందు, అంకిరెడ్డి కృష్ణ మరియు ఉప్పల్ నియోజకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏకగ్రీవంగా నూతన కమిటీ ను ఎన్నుకోవడం







మనోహర్, విశిష్ట అతిథులు గ్రేటర్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ బొలిశెట్టి సతీష్ వర్మ, రాష్ట్ర అసోషియేట్ అధ్యక్షులు సుంకరి ఆనంద్, కోకపేట భవన నిర్మాణ కమిటీ చైర్మన్ సుందరి వీరభాస్కర్, పరపతి సంఘం అధ్యక్షులు అందే శ్రీనివాస్, సంక్షేమ సంఘం అధ్యక్షులు బత్తిని పరమేష్, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు (ఆర్.వి), ఎల్బీనగర్ జోన్ అధ్యక్షులు బుద్దే వెంకటేశ్వర్లు రంగారెడ్డి జిల్లా సంయుక్త కార్యదర్శి నల్లపు రాజు కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం దాచేపల్లి శ్రీధర్, దాచేపల్లి సంతోష్, గరిక సుధాకర్, దాచేపల్లి రాజు, శ్రీరాం కిషోర్, వీరేశం, జరిగింది.

నూతన అధ్యక్షులుగా భూసాని రఘు, ప్రధాన కార్యదర్శిగా దాచేపల్లి శ్రీధర్, అసోషియేటర్ అధ్యక్షులుగా దాచేపల్లి రాజును నియమించారు. ఈ సందర్భంగా వారిని రాష్ట్ర నాయకులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేస్తూ నియామక పత్రాలు అందచేశారు.






## గొర్రెలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** మండలంలోని జి బ్లక్ పల్లి లో గొర్రెలకు నట్టల నివారణ మందులను తాపించే కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ ఆర్ల కావ్య వెంకటేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జీవాలకు సీజన్ల వారీగా వస్తున్న వ్యాధులను అరికట్టేందుకు డాక్టర్ సలహాలు పాటించాలని సూచించారు. 250 మేకలు, 1140 గొర్రెలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి శ్రీనివాస్, గ్రామ ఉప సర్పంచ్ ఆర్ల లింగస్వామి యాదవ్, గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షుడు ఆర్ల మల్లేశం, లైవ్ స్టాక్ అసిస్టెంట్లు జి. రమేష్, నవనీత, గొర్రె కాపరులు తదితరులు పాల్గొన్నారు .

## బాధిత కుటుంబానికి బియ్యం, నిత్యవసర వస్తువుల పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** మున్సిపల్ పరిధిలోని పద్మా నగర్ రైస్ మిల్లులో ఉంటున్న మణికంఠ , తండ్రికి ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు విరిగి సంవత్సరం పాటు మంచానికి పరిమిత



మయ్యారు. ఈ విషయం తెలుసుకొని అభినవ యూత్ ఆధ్వర్యంలో బాధితునికి 75 కిలోల బియ్యం నిత్యవసర వస్తువులు మెడికల్ మందులు అందజేశారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిత్యవసర వస్తువులు మందులు పంపిణీ చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో యూత్ అధ్యక్షుడు జోగు రవీందర్ , క్రీడల కార్యదర్శి బిజ్జా బాలకృష్ణ, ప్రతినిది గంజి నరసింహా, కాలనీవాసులు రచ్చ కరుణాకర్, ఆడేపు రాజశేఖర్, కుసుమ సాయి ,రచ్చ రాజా రవీంద్ర, మనిపూరి ఉమేష్, తదితరులు పాల్గొన్నారు .

## సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్‌ను సన్మానించిన మంత్రి,ఎమ్మెల్యే, ఎంపీ..

**యాదాద్రి, డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** మంగళవారం యాదాద్రి భువనగిరి జిల్లా యాదిగిరి గుట్ట మండల కేంద్రంలో శ్రీ లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్లో నూతనంగా గెలిచినటువంటి సర్పంచులను ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్పు గౌరవనీయులు బీర్లా ఐలన్న ఆధ్వర్యంలో నూతనంగా గెలిచి నటువంటి జేతురం తండా సర్పంచ్ భూక్య సంతోష్ నాయక్ మంత్రి అట్లూరి లక్ష్మణ్ , ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి చేతులమీదుగా, ఘనంగా సన్మానించడం జరిగింది. వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి పాటుపడ తామని కావాల్సిన నిధులు ఇస్తామని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జిల్లా మంత్రివర్యులు అట్లూరి లక్ష్మణ్ మరియు బోనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి మరియు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో నూతన సర్పంచ్‌కు సన్మానం

**భూదాన్ పోచంపల్లి డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** 1983 -84 ఎస్ఎస్. సి జూలూరు పూర్వ విద్యార్థుల బృందం ఆధ్వర్యంలో స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంన నూతన సర్పంచ్ కాసుల అంజయ్య గౌడ్, ఉప సర్పంచ్ దాసరి నరసింహ ను మంగళవారం శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వేముల వెంకటేష్, పొనమోని బసవయ్య, సుధాకర్ గౌడ్, రమణారెడ్డి, లక్ష్మారెడ్డి ,కొంగర కృష్ణారెడ్డి, వరిగంటి ప్రభాకర్, ఎండి సలీం, గోవర్ధన్,అశోక్, దేవేందర్ రెడ్డి,ఎస్ వెంకట్ రెడ్డి, నాగేష్, తదితరులు పాల్గొన్నారు.







# బాబుల్ రెడ్డి నగర్‌లో సమస్యలపై క్షేత్రస్థాయి పరిశీలన

**- శాశ్వత పరిష్కారానికి కృషి చేస్తాం: తోకల శ్రీనివాస్ రెడ్డి**

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్‌పల్లి డివిజన్‌లోని బాబుల్ రెడ్డి నగర్ కాలనీలో, స్థానికుల విజ్ఞప్తి మేరకు కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై విస్తృత స్థాయి మంగళవారం పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి , మునిసిపల్ నీటి సరఫరా మరియు మురుగునీటి శాఖ అధికారులు, నగర పాలక సంస్థ అధికారులు, పార్టీ నాయకులు, బస్తీ వాసులతో కలిసి కాలనీలో పర్యటించారు. ప్రధానంగా భూగర్భ మురుగునీటి వ్యవస్థ పనులు, దెబ్బతిన్న సిమెంట్ కాంక్రీట్ రహదారులు, మ్యాన్‌హోల్ కవర్‌లు, ప్యాచ్ వర్క్ సమస్యలు తదితర అంశాలను ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, కాలనీ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వీలైనంత త్వరగా శాశ్వతంగా పరిష్కరించేందుకు తన వంతు పూర్తి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అలాగే సంబంధిత అధికారులు ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పనులను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. చిన్నచిన్న సమస్యలైనా ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా తక్షణమే పరిష్కరించాలని అధికారులను స్పష్టంగా ఆదేశించారు. డివిజన్ పరిధిలో ఎలాంటి సమస్యలు ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకువస్తే, సంబంధిత అధికారులతో మాట్లాడి శాశ్వత పరిష్కారం చూపేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని బస్తీ వాసులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు గోదా పాండు యాదవ్, రావుల భాస్కర్, రమేష్ రెడ్డి, గోపాల్ నాయక్, మాజీ అధ్యక్షుడు అడికె జనార్ధన్, బబ్లూ, మధుసూదన్ రెడ్డి, కుర్మయ్య, భాస్కర్, శ్రీరాములు, కిషన్ నాయక్, సురేష్, మధు, శంకర్ రెడ్డి, నగర పాలక సంస్థ పనుల తనిఖీ అధికారి రాహుల్, హరీష్, మునిసిపల్ నీటి సరఫరా మరియు మురుగునీటి శాఖ పర్యవేక్షకుడు లోక్‌నాథ్, పారిశుధ్య తనిఖీ అధికారి శేఖర్, ఎస్ఎఫ్ఏ జవాన్ ప్రకాష్‌తో పాటు బస్తీ వాసులు పెద్దలు పాల్గొన్నారు.

# లెప్రసీ, పల్స్ పోలియో, ఎలక్షన్ డ్యూటీ పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి : సీఐటీయూ డిమాండ్

**మైలర్‌దేవ్‌పల్లి,డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** లెప్రసీ సర్వే, పల్స్ పోలియో కార్యక్రమం, ఎన్నికల విధులు నిర్వహించిన ఆశా కార్యకర్తలకు సంబంధించిన పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, నార్సింగి జీహెచ్ఎంసీ సీఐటీయూ కన్వీనర్ మైపాల్ యాదవ్ డిమాండ్ చేశారు.

మంగళవారం గండిపేట్ మండలం కేంద్రంలోని నార్సింగి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా కార్యకర్తల సమస్యలపై ఇన్‌చార్జ్ మెడికల్ ఆఫీసర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మైపాల్ యాదవ్ మాట్లాడుతూ, డిసెంబర్‌లో నిర్వహించే లెప్రసీ సర్వేకు అదనపు పారితోషకం ఇవ్వాలని, గతంలో పెండింగ్‌లో ఉన్న



లెప్రసీ సర్వే బిల్లులు, ఎలక్షన్ డ్యూటీ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.

అలాగే ఆశా కార్యకర్తలకు రూ.18,000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. పారితోషకం లేకుండా అనేక పనులు ఆశా కార్యకర్తలతో చేయించడంతో వారి పై అధిక పనిభారం పడుతోందని, అందువల్ల పారితోషకం లేని పనులను ఆశా కార్యకర్తలతో చేయించకూడదని స్పష్టం చేశారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించని పక్షంలో, ఈ నెల 27వ తేదీన ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయ ముట్టడి కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో నార్సింగి మున్సిపల్ జీహెచ్ఎంసీ వర్కర్స్ యూనియన్ కార్యదర్శి ఎస్. జనార్దన్ రెడ్డి, ఆశా వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకురాలు లత, అలాగే అరుణ, శంకరమ్మ, జ్యోతి, స్వప్న, సౌభాగ్య, అంబిక, సుకన్య పాల్గొన్నారు.



# అల్కాపూర్ టౌన్షిప్‌కు చెందిన ఐటీ నిపుణులు బీఆర్ఎస్‌లో చేరిక

**హరీష్‌రావు సమక్షంలో పార్టీలోకి ఆహ్వానం**

**తెలంగాణ రాష్ట్ర సర్వభ్రష్ట ప్రభుత్వాన్ని ప్రత్యక్షంగా, పరోక్షంగా నిలదీయాలి**

**మైలర్‌దేవ్‌పల్లి,డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ భారత రాష్ట్ర సమితి పార్టీ ఇంచార్జ్, రాష్ట్ర యువ నాయకుడు కార్తీక్ రెడ్డి సూచన మేరకు, మాజీ కౌన్సిలర్ నవీన్ కుమార్ మరియు మణికొండ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ ఆధ్వర్యంలో మంగళవారం అల్కాపూర్ టౌన్షిప్‌కు చెందిన ఐటీ నిపుణులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మార్నింగ్ రాగా అపార్ట్మెంట్స్ సంక్షేమ సంఘం ప్రతినిధులు వెంకట్ చెక్కిలం, నాగరాజు భారత రాష్ట్ర సమితి పార్టీ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై, మాజీ మంత్రి మరియు ప్రస్తుత సిద్ధిపేట్ శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో హరీష్ రావు మాట్లాడుతూ, పార్టీ బలోపేతానికి అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఐటీ రంగానికి చెందిన యువత చైతన్యవంతంగా వ్యవహరించి, అన్ని రంగాల్లో విఫలమైన తెలంగాణ రాష్ట్ర సర్వభ్రష్ట ప్రభుత్వాన్ని ప్రత్యక్షంగా, పరోక్షంగా నిలదీయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మణికొండ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, యువత మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎర్ర సోమిరెడ్డి సన్మానించిన పల్లెర్ల బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం లింగరాజుపల్లి గ్రామ సర్పంచ్‌గా ఎర్ర సోమిరెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా పల్లెర్ల బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి,శుభాకాంక్షలు తెలిపి, శాలువా తో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ సభ్యులు ఎర్ర నవీన్ రెడ్డి, లింగస్వామి,మల్లేష్,హరీష్, నవీన్,శశి కుమార్, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.





## కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రజల సహకారం అత్యవసరం

**- రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ ప్రదీప్ కుమార్**

**మైలర్‌దేవ్‌పల్లి,డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):** రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్, సాయిబాబా నగర్ ప్రాంతంలో మంగళవారం కుష్టువ్యాధి సర్వేను విస్తృతంగా నిర్వహించారు. జాతీయ కుష్ఠునివారణ కార్యక్రమం, తెలంగాణలో భాగంగా ఈ సర్వేను ఇంటి ఇంటికి వెళ్లి చేపట్టారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు డాక్టర్ ప్రదీప్ కుమార్, డీపీఎంఓ లింగ నాయక్, పబ్లిక్ హెల్త్ మేనేజర్ గౌరి, ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్త సరిత పాల్గొని స్థానిక ప్రజలకు కుష్టువ్యాధిపై అవగాహన కల్పించారు. కుష్టువ్యాధి మైకోబాక్టీరియం లెప్రే అనే బ్యాక్టీరియా వల్ల కలిగే వ్యాధి అని, ఇది వంశపారంపర్య వ్యాధి కాదని, శాపం-పాపం కాదని అధికారులు స్పష్టం చేశారు. ప్రారంభ దశలో గుర్తించి యం.డి.టి (బహుళ ఔషధ చికిత్స) అందిస్తే 6 నుంచి 12 నెలలలో పూర్తిగా నయం అవుతుందని తెలిపారు. చర్మంపై రంగు మారిన మచ్చలు, స్పర్శాభావం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. కుష్టువ్యాధి చికిత్స అన్ని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉందని వెల్లడించారు.

కుష్టువ్యాధి నిర్మూలనకు ప్రజల సహకారం అత్యవసరమని, భయపడకుండా ముందుకు వచ్చి పరీక్షలు చేయించుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



## బాల్య వివాహాల నిర్మూలనకు కే.జి.బి.వి.లో విద్యార్థులకు అవగాహన

**గుండాల, డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** జస్ట్ రైట్స్ వారి సౌజన్యంతో లిస్కోప్‌లిసంస్థ ఆధ్వర్యంలో 100 రోజుల ప్రణాళికలో బాగంగా మంగళవారం నాడు గుండాల మండల కేంద్రంలోని కే.జి.బి వి..లో స్కోప్ సంస్థ మండల కో ఆర్డినేటర్ కురిమేటి యాదయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన



కల్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కుల" పరిరక్షణ, బాల్యవివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ కల్పించి వారితో బాల్యవివాహాల నిర్మూలన కొరకు ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత తీసుకోవాలన్నారు. బాల్య వివాహాలు ఎక్కడైనా జరిగితే 1098, 100 ,112 టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేయాలని సూచించారు. అనంతరం విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమం ఎస్. ఓ ఆర్ .విజయ లక్ష్మీ,బి.. కౌసల్య, బి మంజుల,ఎం కవిత, బి కల్పన, ఎం సంధ్యారాణి, డి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి చదువు కోసం ఆర్థిక సహాయం

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** పట్టణ కేంద్రానికి చెందిన కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పూర్వ విద్యార్థి మండల ఎస్ఎస్సి టాపర్ బొమ్మ జతిన్ కుమార్ కాలేజ్ ఫీజు కోసం 30 వేల రూపాయల చెక్కుని టిఆర్




ఫౌండేషన్ చైర్మన్ తడకరమేష్ మంగళవారం అందజేశారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉత్తమ పౌరుడిగా రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి స్కూల్ డైరెక్టర్ వంగూరి పాండు ,ప్రిన్సిపల్ విశ్వనాథ్, డైరెక్టర్ వంగూరు స్వాతి, టి ఆర్ యువసేన అధ్యక్షుడు వల్లందాస్ ప్రవీణ్, నాయకులు పాలాదియాదగిరి ,ఆకుల రామచంద్రం, తదితరులు ఉన్నారు.

## ఇందిరానగర్‌లో పర్యటించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల మంగళవారం ఇందిరా నగర్‌లో అధికారులతో కలిసి పర్యటించారు ఇందిరా నగర్ రోడ్ నెంబర్ 06లో వాటర్ లైన్ సమస్య ఉందని అనే దృష్టికి తీసుకోగానే వెంటనే అధికారులతో వెళ్లి సమస్యను పరిష్కరించారు అనంతరం రోడ్ నెంబర్ 03లో సివరేజీ లైన్ జరిగే పనులను పరిశీలించారు ఈ నెల 26వ తేదీన మాజీ డిప్యూటీ స్పీకర్ సికింద్రాబాద్ శాసనసభ్యులు తీగుళ్ళ పద్మారావు గౌడ్‌చే శంకు



స్థాపన చేస్తారని ఆమె పేర్కొన్నారు. అనంతరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఎఈ కౌశిక్, జలమండలి మేనేజర్ కుషాల్ తదితరులు పాల్గొన్నారు.

## అగ్గిపాలైన పత్తి ఇద్దరిపై కేసు..

### రిమాండ్‌కు తరలింపు ఎస్సై వెంకట్ రెడ్డి

**అడ్డగూడూరు, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల పరిధిలోని కోటమర్తి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ ర్యాలీలో క్రాకర్స్,టపాసులు కాలుస్తుండగా సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో కోటమర్తి గ్రామంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్ పాశం విష్ణువర్ధన్ ర్యాలీకి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తుండగా అట్టి ర్యాలీలో పాల్గొన్న మనిపెద్ది సురేందర్, మనిపెద్ది మచ్చగిరి అనే వ్యక్తులు ర్యాలీలో క్రాకర్స్, టపాకాయలు పేల్చడంతో అవి గూడ సోమయ్య అనే వ్యక్తి




ఇంట్లోని నిలువచేసిన పత్తిలో పడి సుమారుగా నాలుగు క్వింటాల పత్తి కాలి బూడిదై.ఇట్టి విషయంపై గూడ సోమయ్య యొక్క ఫిర్యాదు మేరకు పైన తెలిపిన వ్యక్తులపై స్థానిక పోలీస్ స్టేషన్ నందు సోమవారం రోజు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించనున్నట్లు ఎస్సై వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## కోరుట్ల బులియన్ అధ్యక్షులుగా శ్రీనివాస్

**కోరుట్ల, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):** కోరుట్ల పట్టణ బులియన్ అధ్యక్షులు గా బెజ్జారపు పెద్దోళ్ల శ్రీనివాస్, కార్యదర్శి తొగిటి రమేష్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి అక్కినపెల్లి



వెంకటరమణ తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్షులు శ్రీనివాస్ ను మాజీ జెడ్‌పిటిసి కాటిపెల్లి శ్రీనివాస్, బులియన్ అసోసియేషన్ ముఖ్య సలహాదారులు ముక్కాస్ జువెలర్స్ అధినేత ముక్క రాజు, పట్టణ ప్రముఖులు లింగ ఉదయ్ కుమార్ లు ఘనంగా సన్మానించారు.



## రామన్నపేట కోర్టులో బాల్య వివాహాల చట్టాలపై ప్రత్యేక సదస్సు

### సీనియర్ సివిల్ జడ్జి జి.సబిత అధ్వర్యంలో ఏర్పాటు

**రామన్నపేట,డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):** రామన్నపేట సీనియర్ సివిల్ కోర్టు అవరణంలో బాల్య వివాహాలపై ప్రత్యేక సదస్సు నిర్వహించారు. రామన్నపేట సీనియర్ సివిల్ కోర్టు జడ్జి జి.సబిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎస్.శిరీష, సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ జడ్జి డి.సత్తయ్య, జిల్లా న్యాయ సహాయ న్యాయవాది ఎస్.సాయి శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ఈ సదస్సులో వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు గైడ్లైన్స్ ప్రకారం తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాలతో, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో నేటికీ బాల్య వివాహాలు జరుగుతున్నట్లు జరిగిన సర్వే లో తేలినట్లు, ఇలా బాల్య వివాహాలు జరగకుండా ఉండాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన 'బాల్ వివాహ్ ముక్తి భారత్ 'అనే కార్యక్రమం ఏర్పాటు చేశారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్థిక, సామాజిక పరిస్థితుల దృష్ట్యా ఎక్కువ మొత్తంలో వివాహాలు జరుగుతున్నట్లు, ఇలా బాల్య వివాహాలు జరగడం వల్ల చిన్న వయస్సు వారికి వచ్చే అనారోగ్య సమస్యలు, కుటుంబ సమస్యలు ఎన్నో ఎదుర్కోవాల్సి ఉంటదని, బాల్య వివాహాలు చేసిన వారికి, చేసుకున్న వారికి, సహకరించిన వారికి ఎలాంటి శిక్షలు పడుతాయో తెలిపారు. వాటిని అరికట్టడం కోసమే ఈ ప్రత్యేకమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ సదస్సులో పాల్గొన్న ప్రతి ఒక్కరూ తమకు తాము ప్రతిజ్ఞ చేయడం జరుగుతుందని అన్నారు. ప్రతిజ్ఞ అనంతరం ప్రతి ఒక్కరూ పోస్టర్ నందు ఫొటో గ్యాలరీ లో ఫొటో దిగి, సిగ్నేచర్ కాంపెయిన్‌లో పోస్ట్ ై సంతకాలు సేకరణ చేయించారు. ఈ సదస్సు హాజరైన ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో నా కుటుంబంలో, చుట్టూ పరిసర ప్రాంతాలు లేదా సమాజంలో బాల్య వివాహాలు జరగకుండా చూసుకుంటానని, బాల్య వివాహం ప్రయత్నం జరిగితే పంచాయితీ లేదా ప్రభుత్వం అధికారులకి సమాచారం నివేదిస్తామని, బాల్య వివాహ రహిత భారత్ సృష్టికి నేను మద్దతు ఇస్తానని ప్రతిజ్ఞ చేశారు. బాల్య వివాహాలు అరికట్టడం లో ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎంఏ మస్జిద్, సీనియర్ న్యాయవాదులు, సర్వీసెస్ టీమ్ సిబ్బంది, సభ్యులు, అంగన్ వాడి కేంద్రాల సూపర్వైజర్, టీచర్లు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, కోర్టుకు హాజరైన ప్రజలు, లీగల్ సెల్ సభ్యులు బత్తుల గణేష్, కోక సబిత, కానుగాంటి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

## పలు బాధిత కుటుంబాలను పరామర్శించిన రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):** నియోజకవర్గం లోని కోరుట్ల మండలం జోగినపల్లి ఐలాపురం మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామాల్లో ఇటీవల పలువురు మృతిచెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు



ఆయా గ్రామాల్లో బాధిత కుటుంబాలను కలిసి పరామర్శించారు ఐలాపూర్ గ్రామానికి చెందిన మారంపల్లి ముత్తయ్య తల్లి మారంపల్లి నర్సు ఇటీవల మృతిచెందగా నర్సు కుటుంబన్ని పరామర్శించారు ఇదే మండలంలోని జోగినపల్లి గ్రామంలో దివంగత ఎంపీటీసీ సభ్యుడు బద్దం నాగేశ్వర్ రెడ్డి తల్లి బద్దం లక్ష్మి మృతిచెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు మల్లాపూర్ మండలంలోని గుండంపల్లి గ్రామంలో కాగు రాజ మల్లయ్య తల్లి మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు ఆయా గ్రామాల్లో జరిగిన ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు వెంట కోరుట్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొంతం రాజం మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ శ్రీమతి అంతడుపుల పుష్పలత నరసయ్య కోరుట్ల నియోజకవర్గం యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఏలేటి మహిపాల్ రెడ్డి గుండంపల్లి సర్పంచ్ శ్రీమతి డప్పుల పద్మ నరసయ్య నాగునురి గంగాధర్ గౌడ్ మారంపల్లి రాములు మారంపల్లి ముత్తయ్య పుల్లారెడ్డి బొమ్మెన రాములు మామిడి లక్ష్మారెడ్డి తదితరులు ఉన్నారు.

## గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రెండు రోజులుగా సాగిన జాతీయ సదస్సు

**మొయినాబాద్ మున్సిపాలిటీ, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపాలిటీ చిలుకూరు గ్రామ సమీపంలో గల గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రెండు రోజులుగా సాగిన జాతీయ సదస్సు. ఈ సదస్సులో నేషనల్ సదస్సు సాగింది. ఈ సదస్సులో దేశ నలుమూలల నుండి ప్రొఫెసర్లు స్టూడెంట్స్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ఆటోమేషన్లో టెక్నాలజీ ఎంత అడ్వాన్స్‌గా ఉంది అని దేశనలుమూలనుండు పేపర్లు ప్రజెంటేషన్ చేయడం దానిపై డిస్కర్స్ చేయడం లాంటిది



పాల్గొన్న ప్రొఫెసర్ డాక్టర్ వి.బాలకిష్ట రెడ్డి చైర్మన్, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి, ప్రొఫెసర్ ఎం. ఎల్. సాయి కుమార్, కేఎం,ఫసిహుద్దీన్ సర్ డైరెక్టర్ జిపిసి కి, రవీంద్ర తివారీ మేడమ్, డీన్.ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ బాలకృష్ణ రెడ్డి మాట్లాడుతూ.నేషనల్ కాన్ఫరెన్స్ అన్ అడ్వాన్స్మెంట్ ఇన్ ఆటోమేషన్ కమ్యూని కేషన్ అండ్ కంప్యూటర్ అనే అంశం మీద రెండురోజుల పాటు ఈ చేసింది.

ఎందుకు ఇలాంటి కాన్ఫరెన్స్ అంటే పోటీ ప్రపంచంలో రోజురోజుకు పెరుగుతున్న టెక్నాలజీ అప్డేట్ స్టూడెంట్లకు టీచర్లకు చాలా అవసరం ఇలాంటి ప్రోగ్రామ్ కండక్ట్ చేసినందుకు మొయినాబాద్ గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కాలేజీ వారిని అభినందిస్తున్న అని తెలిపారు.

## మోడ్రన్ కబడ్డీ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా సీనియర్ కబడ్డి టీంకు శిక్షణ

**ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** ఆత్మకూరు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి సీనియర్ కబడ్డీ సెలక్షన్స్ ఇటీవల నిర్వహించారు. వారికి నేతాజీకి యువజన మండలి ఆధ్వర్యంలో నాల్గు రోజులుగా ఆత్మకూరు ఉన్నత పాఠశాల ఆవరణలో శిక్షణ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.జిల్లా మోడ్రన్ కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు ప్రతికంఠం పూర్ణచందర్ రాజు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఆత్మకూరు నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ క్రీడాకారులకు యూనిఫాం అందజేశారు.



తేది 26 డిసెంబరు న జరుగు రాష్ట్ర స్థాయి క్రీడోత్సవాలలో ఈ జట్టు పాల్గొనున్నది. ఆత్మకూరు ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కొత్త మాధవ రెడ్డి ఫిజికల్ డైరెక్టర్ పి.ఇందిర శిక్షణ శిబిరాన్ని పర్యవేక్షిస్తున్నారు. ఎల్మనేటి బుచ్చయ్య కుమార్తె జ్ఞాపకార్థం క్రీడాకారులకు పండ్లు గుడ్లు అందించారు.ఈ కార్యక్రములో ఫిఈటీ ఉప్పలయ్య, నేతాజీకి యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళీ కృష్ణ,ఉప సర్పంచ్ మజ్జిగ నరేశ్, దొంతర బోయిన భాస్కర్, బూడిద శేఖర్, గుండెగాని కిరణ్, సూర్య, గడ్డం సతీష్, యాస మహేందర్ రెడ్డి ,ఎల్మినేటి మురళీ, బండారి రాజు తదితరులు పాల్గొన్నారు.






## తన్నీర్ హరీష్‌రావును మర్యాద పూర్వకంగా కలిసిన బీఆర్ఎస్ యువ నాయకులు

**మైలర్‌దేవ్‌పల్లి, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):** మణికొండ భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ సహకారంతో, యువజన విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్ ఆధ్వర్యంలో యువజన విభాగ నాయకులు భాను చందర్, శ్రీనివాస్, మహేశ్ యాదవ్, తిరుపతి, ప్రశాంత్ తదితరులు మర్యాదపూర్వకంగా మాజీ మంత్రి, ప్రస్తుత సిద్దిపేట శాసన సభ్యుడు తన్నీర్ హరీష్ రావును కలిశారు. ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి పార్టీ యువ నాయకుడు హుస్సేన్ ఇటీవల దేవరకద్ర నియోజకవర్గం అడ్డకుల మండలం ముత్యాలంపల్లి గ్రామ 4వ వార్డు సభ్యునిగా గెలుపొందిన సందర్భంగా, ప్రమాణ స్వీకారం అనంతరం ఆయనకు దుశ్శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

## సైన్స్ ఎగ్జిబిషన్‌కు అక్షర హైస్కూల్ విద్యార్థులు

**ధంతాలపల్లి,డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** తొర్రూర్ డివిజన్లో నిర్వహించిన సైన్స్ ఎగ్జిబిషన్ పోటీలో దంతాలపల్లి మండలలోని స్థానిక అక్షర హైస్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు,. పాఠశాలలోని ఏడవ తరగతి



విద్యార్థులు హర్షిత్ రెడ్డి,కుషల్ వాడిపడేసిన వ్యర్థపదార్థాలతో తయారు చేసినటువంటి నాలుగు రకాల వస్తువులని తయారుచేసి వాటిని ఎగ్జిబిషన్ నిమిత్తం తొర్రూర్ లోని లిటిల్ ఫ్లవర్ స్కూల్ నందు ప్రదర్శనకు వెళ్లడం జరిగింది విద్యార్థులు తయారుచేసిన ఈ మోడల్స్ కి సెకండ్ కన్సోలేషన బహుమతి రావడం, గైడ్ టీచరుగా వ్యవహరించిన సైన్స్ ఉపాధ్యాయులు టి రఘురాం, మురళి లను స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపల్ సింగరపు యాకయ్య, వైస్ ప్రిన్సిపాల్ టి .శ్రీధర్ అభినందించారు.

## దంతూరు గ్రామ కాంగ్రెస్ నూతన అధ్యక్షుడిగా దోటి కుమార్ యాదవ్

**భూదాన్ పోచంపల్లి, డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** మండలంలోని దంతూరు గ్రామంలో పార్టీ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ గ్రామ శాఖ నూతనఅధ్యక్షుడిగా దోటి కుమార్ యాదవ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ పార్టీ పటిష్టత కోసం శాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం పాటుపడతానని అన్నారు. గ్రామ శాఖ అధ్యక్షుడిగా తనను ఎన్నుకున్నందుకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, నాయకులు మన్నెం వెంకట్ రెడ్డి, కొత్త బాలరాజ్



గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ,బోదాసు ఈదయ్య, గ్రామ సర్పంచ్ గోరుగంటి సువర్ణ రవీందర్, బింగి పూజ శివ కుమార్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎక్సలెన్స్ అవార్డు

**భూదాన్ పోచంపల్లి,డిసెంబర్ 23 (వార్త వేదిక సూర్య):** ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినందుకు గాను భూదాన్ పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రతిష్టాత్మక ఎక్సలెన్స్ అవార్డు 2025ను దక్కించుకుంది. హైదరాబాదులోని హెచ్ఐసిసి నోవాటెల్లో హై బీచ్ టీవీ సంస్థ, తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డ్ సందీప్తంగా నిర్వహించిన పురస్కారాల ప్రధానోత్సవంలో మంగళవారం ఈ అవార్డును అందజేశారు. రిటైర్డ్ ఐపిఎస్ అధికారి జెడి




లక్ష్మీనారాయణ మల్లారెడ్డి విశ్వవిద్యా పీట్ యూనివర్సిటీ చైర్ పర్సన్ డాక్టర్ ప్రీతి రెడ్డి చేతుల మీదుగా పోచంపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ బి సురేష్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా ఇంటర్ విద్యాధికారి సి రమణి అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ అధ్యాపక బృందం కృషి విద్యార్థుల క్రమశిక్షణ వల్ల ఈ గుర్తింపు లభించిందని ఆనంద వ్యక్తం చేశారు. ప్రభుత్వ కళాశాలలో విద్యా ప్రమాణాల మెరుగుదలకు ఈ పురస్కారం మరింత ఉత్తేజాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ఈ విజయం పట్ల కళాశాల సిబ్బంది విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.






## జాతీయ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన అక్షర హైస్కూల్ విద్యార్థులు

దంతాలపల్లి, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):
దంతాలపల్లి మండలంలోని స్థానిక అక్షర హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులు మండల కేంద్రంలోని వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లి రైతులను కలిసి జాతీయ రైతు దినోత్సవ శు



భాకాంక్షలు తెలిపి పుష్పగుచ్చం అందజేసి మిఠాయిలు పంపిణీ చేశారు మరియు రైతులకు ఎదురయ్యే సవాళ్లను సమస్యలను అడిగి తెలుసుకున్నారు రైతులు కూడా రైతుల దినోత్సవం అనగానే రైతన్నల దినోత్సవాన్ని గుర్తు చేసి మిఠాయిలు, పుష్ప గుచ్చం పంపిణీ చేసినందుకు వాళ్ళు ఎంతగానో సంబరపడిపోయారు. విద్యార్థిని విద్యార్థులు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి రావాలని అక్షర హై స్కూల్ విద్యార్థిని విద్యార్థులను రైతన్నలు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు రఘురాం, రాధిక పాల్గొన్నారు.

## కోరుట్ల డిపో ఆర్టీసీ రిటైర్డ్ ఉద్యోగుల నూతన కమిటీ ఎన్నిక

కోరుట్ల, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య): కోరుట్ల రిటైర్డ్ ఉద్యోగస్తులు సమావేశం మంగళవారం రోజున జరిపినారు ఉద్యోగస్తులందరూ ఏకగ్రీవంగా కమిటీ తీర్మానం చేసుకొని ఎన్. కిషన్ రావు చైర్మన్ గా.. కె.వి స్వామి అధ్యక్షులు గా.. టిఆర్పి సింగ్ కార్యదర్శి గా..బి రాజ గంగారాం కోశాధికారి గా.. కే లక్ష్మణ్ గారిని సహాయ అధ్యక్ష కార్యదర్శులు రాస భూమయ్య, బాలు,ప్రభాకర్ ధనుంజయ గంగారం పరీద్ ఖాన్



ఎంఎం వేగ్ నరసయ్య కార్యవర్గ సభ్యులు మురళి జిఎం రావు నర్సింగ్ రావు భీమ్ సింగ్ జహీర్ రమేష్ గార్లను నియమించినారు. ఇట్టి రిటైర్మెంట్ ఉద్యోగస్తుల కమిటీని ఏకగ్రీవంగా తీర్మానిస్తున్న అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.

## పొడిచేడు సర్పంచ్ సైదులుకు ఆత్మీయ సన్మానం చేసిన కాంగ్రెస్ నాయకులు

మోత్కూరు, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):
మండలంలోని పొడిచేడు గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన జిట్ట సైదులు"ను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వంగాల సత్యనారాయణ, తెలంగాణ మలిదశ తొలి



అమరుడు కాసోజు శ్రీకాంతాచారి తల్లిదండ్రులు శంకరమ్మ వెంకటాచారి లు మంగళవారం నాడు వేర్వేరుగా ఆత్మీయ సన్మానం చేశారు.

## భాజపా ప్రజాప్రతినిధులు సన్మానించిన నాయకులు

మోత్కూరు, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):
మండలంలోని పనకబండ గ్రామ ఉప సర్పంచ్గా నూతనంగా ఎన్నికైన బిజెపి మండల నాయకులు రాధారపు మల్లేశం, వార్డు సభ్యులుగా ఎన్నికైన పైళ్ళ మహాలక్ష్మి సతీష్ బిజెపి పక్షాన వార్డు సభ్యులుగా పోటీ చేసి ఓడిపోయిన బత్తిని కౌసల్య లను మండల బిజెపి నాయకులు మంగళవారం నాడు శాలువాలతో ఆత్మీయ సన్మానం



చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్ గుప్తా ,మండల అధ్యక్షులు గుదే మధుసూదన్ యాదవ్, బిజెపి మండల నాయకులు నల్లపోగుల వెంకటేష్,, బత్తిని జయ రాములు, పైళ్ల సతీష్, నిలిగొండ మత్స్యగిరి,.నాగరాజు, శివ, బత్తిని నవీన్,. యాదయ్య తదితరులు పాల్గొన్నారు.




## వినియోగదారులను వ్యాపారస్తులు మోసం చేసినట్లయితే అండగా ఉంటాం...

**- క్యాబో రాష్ట్ర కార్యదర్శి సోమయ్య వెల్లడి**

మోత్కూరు, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):
వినియోగదారులకు వ్యాపారస్తులు రాష్ట్రంలో ఎక్కడ మోసం చేసినట్లు తమ దృష్టికి తీసుకువస్తే బాధితుల పక్షాన నిరంతరం అండగా ఉంటామని వినియోగదారుల హక్కుల పోరం(క్యాబో) రాష్ట్ర కార్యదర్శి ఫోటో సోమయ్య వెల్లడించారు. మంగళవారం నాడు జాతీయ వినియోగదారుల హక్కుల దినోత్సవం పురస్కరించుకొని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వినియోగదారుల హక్కులు బాధ్యతలు వస్తువుల కల్తీలపై విద్యార్థులకు చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ వ్యాపారస్తులు మోసం చేసే విధా నాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ.. వినియోగదారులు వస్తువులను కొనేటప్పుడు తప్పనిసరిగా వస్తువు ప్యాకెట్ పై ముద్రించిన సమాచారం చదివి రసీదు తప్పనిసరిగా పొందాలని సూచించారు. వస్తువులు కొనేటప్పుడు తూనికలు, కొలతలు సరిగా చూసుకోవాలని ప్యాకెట్ కపై ముద్రించిన ఎమ్మార్పీ రేటు బరువు కాలం చెల్లని తేది తప్పనిసరిగా చూసి కొనుగోలు చేయాలని కోరారు. ఎలక్ట్రానిక్ వస్తువులు



కొనేటప్పుడు వారంటీ ,గ్యారెంటీకి సంబంధించిన రసీదులు తీసుకొని భద్రపరుచుకోవాలని కోరారు. వస్తువు నాణ్యత సరిగా లేనప్పుడు వస్తువుపై వినియోగదారుడు వ్యాపారిని ఫిర్యాదు చేసినప్పుడు స్పందించకపోతే వినియోగదారుడు నష్టపరిహారం కోరుకుంటే జిల్లా కన్స్యూమర్ కోర్టును సంప్రదించి నష్టపరిహారం పొందవచ్చునని అన్నారు. ఈ అవగాహన సదస్సులో కళాశాల ప్రిన్సిపల్ ప్రభ జస్టిన్. అధ్యాపకులు సిహెచ్ లింగస్వామి కడారి నర్సింహ్మా రెడ్డి ఎం పరశురాములు ,సి. హెచ్ అంజయ్య డి ఆంజనేయులు ఈశ్వరరావు ఏ సతీష్ డి మంజుల వి.లావణ్య ఎం సుజాత ,విజయ తదితరులు పాల్గొన్నారు.

## రావిరాల పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలిన ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి

మహేశ్వరం, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):
మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ డివిజన్ పరిధిలోని రావిరాల పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలే కార్యక్రమంలో పాల్గొన్న మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు సబితాఇంద్రారెడ్డి, మాట్లాతూ : తుక్కుగుడా పరిసర ప్రాంతాలనుండి కలుషిత మురికి నీల్లు కాలువల ద్వారా ప్రవహించి రావిరాల పెద్ద చెరువులో కలుస్తుండడంతో చెరువులోని నీళ్లు కలుషితమై చేపలు మృత్యువాత పడుతున్నాయని. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్, రూపొందించిన కార్యక్రమమైనటువంటి ఎస్ టి పి ప్లాంటుల నిర్మాణాలను నిర్మించి కాలుష్యాన్ని తగ్గించి కాలుష్యరహిత చెరువులను తయారు చేయాలనే ఉద్దేశ్యంతో తుక్కుగుడాలో ఎస్ టి పి ప్లాంటుకు శంకుస్థాపన చేశామని గుర్తుచేశారు. అలాగే చేప పిల్లల పంపిణి విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్, మెదలు పెట్టిన ఈ చేపపిల్లల కార్యక్రమంలో భాగంగా ప్రతి సంవత్సరం రావిరాల పెద్ద చెరువుకి 5 లక్షల పై చిలుకు చేపపిల్లలు పంపిణీ చేసేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం 2 లక్షల 50 వేళా చేప పిల్లల పంపిణీ చేసి గంగపుత్రలకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు..



ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ పార్టీలకు చెందిన నాయకులు, ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతిగూడ గ్రామాన్ని సంక్షేమ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

**సరస్వతి గూడ గ్రామ సర్పంచ్గా ప్రమాణ స్వీకారం చేసిన కంబాలపల్లి గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి**

**కొలువుదీరిన సరస్వతి గూడ గ్రామపంచాయతీ పాలకవర్గం**

మహేశ్వరం, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):
మహేశ్వరం నియోజకవర్గం సరస్వతి గూడ గ్రామాన్ని సంక్షేమ అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని సరస్వతి గూడ గ్రామ సర్పంచ్ కంబాలపల్లి గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు. ఈరోజు రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్ ల ప్రమాణస్వీకారంలో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలో కందుకూరు మండల కేంద్రం సరస్వతి గూడ గ్రామంలో కంబాలపల్లి గిరిజన విష్ణువర్ధన్ రెడ్డి సర్పంచిగా ప్రమాణస్వీకారం చేశారు. సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. ప్రధాన సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తూ వాటర్ డ్రైనేజ్ గ్రామంలో ప్రధానంగా రెవెన్యూ భూ సమస్య ఉన్నదని వాటికోసం స్థానిక ఇన్చార్జి కేఎల్ఆర్, దృష్టికి తీసుకెళ్లి మంత్రులను కలిసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంద్రమ్మ కమిటీ మెంబర్స్ భూసరమోని యాదగిరి,కాల్వ





యశోద కంబాలపల్లి పాండురంగ రెడ్డి, గ్రామ సీనియర్ నాయకులు,కాల్వ శ్రీనివాస్,ముఖేష్,అంజయ్య సురేష్,నర్సింగ్ రాజ్, చంద్రయ్య,సురేష్,మహేందర్ విజేందర్, మల్లేష్, కుమార్, శంకర్, బాలరాజ్, సలీం ఆశం, రహీం, నజీమ్, యూత్ ప్రెసిడెంట్ మహేందర్, వంశీ, వంశీ, రాఘవేందర్, శ్రీశైలం సాయిరాం, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

మోత్కూరు, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):
మోత్కూరుమున్సిపల్ కేంద్రానికి చెందిన మిత్ర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు స్థానిక సీతారాముల ఆలయంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ "ను ఆవిష్కరించారు అనంతరం అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు పురుగుల వెంకన్న అధ్యక్షులు బత్తిని శ్రీశైలం, ప్రధాన కార్యదర్శి పయ్యంల శ్రీనివాస్ ఉపాధ్యక్షులు కొణతం సత్తయ్య కోశాధికారి ఏల నాగేష్ సహాయ కార్యదర్శి గొడిశాల శ్రీనివాస్ గౌడ్, ప్రచార కార్యదర్శి బొడ్డుపల్లి సతీష్ సభ్యులు కనుకు సత్యం, వాసం ప్రసాద్, పన్నాల శ్రీనివాస్ రెడ్డి తాడూరు నరేందర్ జంగ సతీష్ శాఖపురం అనిల్ కుమార్ కట్టెకోల మహేష్, వడకాల యాదగిరి, బుర్ర శివ, మల్లేష్ గురు స్వాములు రామలింగం మోత్కూర్ ప్రదీప్ శర్మ జంగ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## జనవరి 4 నుండి ఆత్మకూరులో ఉచిత దంత వైద్య శిబిరం ఏర్పాటు

**-మాజీ జెడ్పీటీసీ, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు**

ఆత్మకూరు (ఎం), డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం తేది 4 జనవరి నుండి 8 జనవరి వరకు ఐదు రోజులపాటు యూఎస్ఎ కు చెందిన డా. ఉజ్వల్ రెడ్డి గుమ్మి వారి టీం ఉచిత దంతవైద్య శిబిరం ఆత్మకూరులో నిర్వహిస్తున్నట్లు ప్రతికంఠం పూర్ణ చందర్ రాజు మండల మాజీ జెడ్పిటీసి, చైర్మన్ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఒక ప్రకటనలో తెలియజేశారు. వారు మాట్లా డుతూ.. డాక్టర్ ఉజ్వల్ రెడ్డి ప్రముఖ దంత వైద్యులు వారు ఈ ప్రాంతం పై



గల మమకారం తో అన్ని వైద్య పరికరాలను తెప్పించి ఆత్మకూరు గ్రామ ఎన్ఆర్ఐ ఏనుగు సత్యనారాయణ రెడ్డి సిద్దాపురం ఫాం హౌజ్ లో ఈ క్యాంపు నిర్వహిస్తున్నారు అని, ఆసక్తి అవసరం గల పేషెంట్ లు ఈ నెల 31వ తేది వరకు తమ పేర్లను బ్రిలియంట్ స్కూల్ ఆత్మకూరు లో కాని, ఫోన్ నెం 8106394443 కు ఫోన్ ద్వారా కాని నమోదు చేసుకోగలరని, నమోదు చేసుకున్న వారికి అపాయింట్ మెంట్ తేది సమయం ఇవ్వబడును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకొండ శ్రీనివాస్, జెట్ట యాదగిరి, కోరె శ్రీశైలం, జక్కుల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాటూరు సర్పంచ్ జన్నె సిద్దులుకు మంత్రి సన్మానం

మోటకొండూరు,డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):
యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి ఫంక్షన్ హాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ఆధ్వ ర్యంలో జరిగిన నూతన సర్పంచ్, గ్రామ పంచాయతీ పాలక వర్గ సభ్యుల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా



ఇంచార్జ్, ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ,దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రి వర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, మహిళా కార్పోరేషన్ చైర్మన్ బండ్రు శోభారాణి, మాటూరు సర్పంచ్ జన్నె సిద్ధులును, గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్వేటర్లు అందజేత

**గ్రామస్తుడు దాత పిసరి ప్రశాంత్ రెడ్డి సహకారంతో అందజేత**

**విడియో కాల్ ద్వారా పిల్లలతో మాట్లాడిన దాత ప్రశాంత్ రెడ్డి**

**ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేసిన సర్పంచ్ బుడిగె బాలరాజు**

**పాల్గొన్న కుటుంబ సభ్యులు,వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు**

**కంప్యూటర్ క్లాస్ నిర్వహణ కోసం వైఫై రూటర్ అందజేసిన ముస్త్యల కృష్ణ**

మోటకొండూరు, డిసెంబర్ 23(వార్త వేదిక సూర్య):
ముత్తిరెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాలను దాతల సహకారంతో అభివృద్ధి చేస్తానని గ్రామ సర్పంచ్ బుడిగె బాలరాజు అన్నారు .యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు విదేశాల్లో ఉండి ఫుడ్ ఇన్స్పెక్టర్ గా ఉద్యోగం చేస్తున్న గ్రామస్తుడైన పీసరి ప్రశాంత్ రెడ్డి విద్యార్థులకు చలికాలం దృష్టిలో ఉంచుకొని దాదాపుగా 170 మందికి స్వెటర్లను అందించారు. ఈ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ బుడిగే బాలరాజు పాల్గొని విద్యార్థులకు అందించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చలిలో ఇబ్బంది పడకుండా వారికి స్వేటర్లు అందించడం చాలా గొప్ప విషయమని అన్నారు. దాత ప్రశాంత్ రెడ్డిని అభినందించారు. రానున్న రోజుల్లో దాతల సహకారంతో పాఠశాల



అవసరాలు కూడా తీరుస్తామని తెలిపారు. ప్రధాన ఉపాధ్యాయులు గఫర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలకు దాతల సహకారం ఎంతో అవసరమని అన్నారు. స్వెటర్లు అందించిన ప్రశాంత్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. దాత ప్రశాంత్ రెడ్డి విదేశాల నుండి వీడియోకాల్ ద్వారా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పదవ తరగతిలో ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు కూడా



ఆర్థిక ప్రోత్సహం అందిస్తానీ తెలిపారు. అనంతరం గ్రామస్థుడు మీసేవ నిర్వాకుడు ముస్త్యాల కృష్ణ విద్యార్థుల కంప్యూటర్ క్లాస్ నిర్వహణ కొరకు వైఫై రూటర్ ను పాఠశాల కి బహుకరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు మహ్మద్ గఫార్, ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రజిత, వార్డు మెంబర్లు రాజబోయిన రంజిత్,గుర్రాల నిర్మల, కుటుంబ సభ్యులు పిసరి హరిత,కొప్పుల నారాయణరెడ్డి, పిసరి కృష్ణ రెడ్డి,గ్రామస్తులు పసునూరి నర్సింహ,కంచర్ల బీరప్ప, ఉపాధ్యాయులు రహీంముల్ల ఉద్దిన్, ఉమారాణి,శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No: TGTEL/25/A0305,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya2025@gmail.com**